# డాలస్‌లో భారత గణతంత్ర సంబరాలు

డాలస్: భారత గణతంత్ర దినోత్సవ సంబరాలను అమెరికాలోని డాలస్‌లో ఘనంగా జరుపుకొన్నారు. దేశంలోనే అతిపెద్ద గాంధీ స్మారకస్థలంలో శుక్రవారం మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఎమ్‌జీఎమ్ఎన్‌టీ) ఈ వేడుకలను నిర్వహించింది. ఆ సంస్థ ఛైర్మన్ తోటకూర ప్రసాద్ భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి కాల్వల రావు, డైరెక్టర్లు కమల్ కౌశల్, శబ్నం మోడ్గిల్ తదితరులు పాల్గొన్నారు.ఐరాస ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుక అట్టహాసంగా జరిగింది. అమెరికా వ్యాప్తంగా వివిధ నగరాల్లో.. దక్షిణాఫ్రికా, ఈజిప్ట్ తదితర దేశాల్లోను గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. నెదర్లాండ్స్‌లో ఆమ్‌స్టర్‌డామ్‌లోనిరాయల్ చర్చి.. భారత పతాక రంగుల్లోని విద్యుద్దీప వెలుగులతో మెరిసిపోయింది.